క్లుప్తంగా

వైభవంగా రామాయణ పారాయణం



కోదండరామస్వామి ఆలయంలో పారాయణం చేస్తున్న అర్చకస్వాములు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం నీలాచల పర్వతంపై ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో సహస్ర శ్లోకి రామాయణ పారాయణాలు ఆదివారం వైభవంగా జరిగాయి. విశాఖకు చెందిన భగవత్ రామానుజ దాస బృంద సభ్యులు పారాయణం చేశారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ.. సహస్ర శ్లోకి రామాయణాన్ని 108 పుణ్య క్షేత్రాల్లో పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు భద్రాచలం, సింహాచలం, కాంచీపురం, పూరీ, రామతీర్థం వంటి 24 క్షేత్రాల్లో పారాయణం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బృంద ప్రతినిధి కందాల రాజగోపాలాచార్యస్వామి, అర్చకుడు సాయిరామాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభినందనలు



వెయిట్ లిఫ్టర్ ఆదినారాయణను అభినందిస్తున్న సెంచూరియన్ వర్సిటీ ప్రతినిధులు

నెల్లిమర్ల రూరల్: ఇటీవల జరిగిన ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన సెంచూరియన్ వర్సిటీ విద్యార్థి ఆదినారాయణను వర్సిటీ ప్రతినిధులు ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ ప్రశాంతకుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి, వర్సిటీకి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న మాజీ సైనికులు

విజయనగరం అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గుణాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మన్మథరావు, శివకుమార్, కె..గోవిందరావు, సాంబశివరావు, సూరెడ్డి శివ కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

విజయనగరం టౌన్: రవాణారంగ కార్మికులకు అన్యాయం చేసే చట్టాలను రద్దు చేయాలని విజయదుర్గా ఆటోవర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి నారాయణరావు కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా.. ఆదివారం స్థానిక గాంధీపార్క్ నుంచి గంటస్తంభం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు సరికాదన్నారు. వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి..



కోర్టు ఆదేశాలు చూపిస్తున్న నూకరాజు, తదితరులు

పూసపాటిరేగ: మండలంలోని పతివాడబ్రిపేట గ్రామంలో తమకు చెందిన భూమిపై న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినా.. కొంత మంది కొబ్బరి చెట్లు నరికి వేశారని గ్రామానికి చెందిన బర్రి నూకరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ కుటుంబీకులకు చెందిన గృహానికి ఆనుకుని ఉన్న నాలుగు సెంట్ల భూమిపై న్యాయస్థానం 2023లో ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ కొంతమంది స్థలంలో ఉన్న చెట్లను నరికివేస్తున్నారని వాపోయారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు స్పందించి కోర్టు ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వాడవాడలా.. మువ్వన్నెల జెండా రెపరెపలు..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులు జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. అలాగే విధి నిర్వహణలో రాణించిన పలువురు ఉద్యోగులకు జిల్లా అధికారులు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేసి ప్రోత్సహించారు.

– విజయనగరం/ నెల్లిమర్ల నెట్‌వర్క్



విజయనగరం అర్బన్: కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా వందనం చేస్తున్న జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, జిల్లా అధికారులు



విజయనగరం క్రైమ్: పీటీసీలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ రామచంద్రరాజు



విజయనగరం క్రైమ్: ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో జాతీయపతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం ఫోర్ట్: డాక్టర్ కిశోర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న సూపరింటెండెంట్ అప్పలనాయుడు



విజయనగరం ఫోర్ట్: డ్రైవర్ నరేష్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న పశుసంవర్ధక శాఖ జె.డి వైవీ రమణ



పూసపాటిరేగ: మాట్లాడుతున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, తదితరులు



విజయనగరం క్రైమ్: పోలీస్ కార్యాలయంలో జాతీయపతాకానికి సెల్యూట్ చేస్తున్న అదనపు ఎస్పీ పి.సౌమ్యలత



నెల్లిమర్ల రూరల్: ఒమ్మి ప్రాథమిక పాఠశాలలో జెండా వందనం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



విజయనగరం అర్బన్: పతాకావిష్కరణలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాశ్, సభ్యులు



విజయనగరం రూరల్: సైనిక పాఠశాలలో జెండావిష్కరణలో పాల్గొన్న ప్రిన్సిపాల్ శర్మ, తదితరులు



డెంకాడ: జాతీయజెండాను ఎగుర వేస్తున్న ఎస్సై సన్యాసినాయుడు



నెల్లిమర్ల: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ సుదర్శనరావు,ఎంపీడీఓ రామకృష్ణరాజు



డెంకాడ: చింతలవలస ఐదో బెటాలియన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ మలికాగార్గ్



పూసపాటిరేగ: పోలీస్‌స్టేషన్ వద్ద గణతంత్ర దినోత్సవంలో సీఐ రామకృష్ణ, తదితరులు



పూసపాటిరేగ: తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకం ఎగురవేస్తున్న తహసీల్దార్ గోవింద



నెల్లిమర్ల: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న నగర పంచాయతీ కమిషనర్ అప్పలరాజు



విజయనగరం అర్బన్: ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో జెండా వందనం చేస్తున్న ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ మేనేజర్ వరలక్ష్మి



విజయనగరం రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి అశోక్, తదితరులు

ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి



గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్న కమిషనర్ నల్లనయ్య, భీశెట్టి బాబ్జీ

● కార్పొరేషన్ కమిషనర్ నల్లనయ్య

విజయనగరం టౌన్:

విజయనగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయదుర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్‌ను ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ.. సమాజ హితాన్ని కాంక్షిస్తూ హిజ్రాస్ అసోసియేషన్, విజయదుర్గ దివ్యాంగుల జూట్ బ్యాగ్ వర్క్స్ సభ్యులు ఇటువంటి వినూత్న కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్: ప్రతి పౌరుడు భారతదేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శార్వాణీ పోలీస్ సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలు కోరుకున్న రంగంలో రాణించేందుకు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సపాల్ పి.సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు

● ఎంపీపీ కల్యాణి



ఉత్తమ అధికారికి అవార్డు అందజేస్తున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, తదితరులు

పూసపాటిరేగ: అంకితభావంతో విధులు నిర్వహించిన వారికి గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 34 మంది ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, ఎంపీడీఓ గాయత్రి, తహసీల్దార్ సురేష్, వ్యవసాయాధికారి హరికృష్ణ, ఏపీఓ ధనలక్ష్మి, వెలుగు ఏపీఎం జగదీష్, ఎంఈఓలు రమణమూర్తి, బాలిపల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ



మైక్‌సెట్ అందజేస్తున్న పార్వతీపురం ఐడీబీఐ బ్యాంకు మేనేజరు నవీన్

తెర్లాం: మండలంలోని పణుకువలస ప్రాథమిక పాఠశాలకు పార్వతీపురానికి చెందిన ఐడీబీఐ బ్యాంకు వారు మైక్‌సెట్ వితరణ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐడీబీఐ బ్యాంకు బ్రాంచి మేనేజరు నవీన్, బ్యాంకు అధికారి అచ్యుతరావు కలిసి సర్పంచ్ చందక సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రమణలకు ఆ సామగ్రి ఆదివారం అందజేశారు. బ్యాంకు బ్రాంచి మేనేజరు మాట్లాడుతూ ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓ పాఠశాలకు ఏదో ఒక విలువైన వస్తువును వితరణ చేస్తామని, అందులో భాగంగానే ఈ ఏడాది తెర్లాం మండలంలోని పణుకువలస ప్రాథమిక పాఠశాలకు మైక్‌సెట్ ఇవ్వడం జరిగిందన్నారు. దాతలకు సర్పంచ్, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.